بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadzrat Khalifatul Masih V 03.04.2020 (Telugu)**

## ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వైభవోపేతమైన అనుచరుడు హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ గారి విశిష్టతల ప్రస్తావన.

**హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 03.04.2020 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

నేటి పరిస్థితులను దృష్టియందుంచుకొని, ఇక్కడి ప్రభుత్వాలు చేసిన చట్టాలను అనుసరించి నమాజ్ సల్పువారిని ఎదురుగా కూర్చొబెట్టుకొని జుమా ప్రసంగాని ఇవ్వడం సాధ్యం కాదు. కావున చట్టాలకు లోబడి నేటి జుమా కొరకు అనుమతించబడిన మేరకే ఇక్కడ ఏర్పాట్లు చేయడం జరిగింది. నేడు ఈ మస్జిద్‌లో నా ఎదురుగా ఎవరు ఉన్నా లేకున్నా ప్రపంచములో ఈ ఖుత్బాను వినేవారి సంఖ్య వేల నుండి లక్షల వరకు గలదు. ఈ ఐక్యతను కొనసాగించుటకు మనము ఎల్లప్పుడు ప్రయత్నిస్తూనే ఉండాలి. దుఆలు కూడ చేస్తూ ఉండాలి. అల్లాహ్ తాలా పరిస్థితులను చక్కదిద్దుగాకా!, ఈ వైరస్‌ను కూడ దూరం చేయుగాకా!, గతంలో మస్జిద్‌లకు ఉన్నటువంటి వైభవాలు మరల తిరిగి వచ్చుగాకా!.

హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ గారి ప్రస్తావన మరల ప్రారంభించుతూ హుజూర్ ఇలా తెల్పిరి: హజ్రత్ ఉమర్ తమ మరణం కంటే ముందు ఖిలాఫత్ కొరకు ఒక కమిటిని ఏర్పాటు చేశారు. ఈ కమిటిని గూర్చి సహి బుఖారిలోని ఒక హదీస్‌లో చాలా వివరముగా గలదు. “ హజ్రత్ ఉమర్ మృతి చెందు సమయం ఆసన్నమైనప్పుడు, మీ తరువాత ఎవరిని ఖలీఫాగా ఎన్నుకోవాలనే విషయంపై ఒక వాగ్మూలాన్ని ఇవ్వండని ప్రజలు విన్నవించుకున్నారు. అందుకు వారు, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందునప్పుడు తమ ప్రీతిని కనబర్చిన అనుచరులను గాకుండా నేను మరెవరిని కూడ ఈ ఖిలాఫత్ కొరకు అర్హులుగా భావించడం లేదని సమాధానమును నిచ్చారు. ఆ తరువాత వారు అనగా హజ్రత్ ఉమర్ హజ్రత్ అలీ, హజ్రత్ ఉస్మాన్, హజ్రత్ జుబైర్, హజ్రత్ తల్హా, హజ్రత్ సఅద్, హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ గార్ల పేర్లను ప్రస్తావించారు. మరల వారు అనగా ఉమర్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ మీతో పాటు కమిటిలో ఉండును గాని, అతనికి ఖిలాఫత్‌లో ఎలాంటి హక్కులేదు అని తెల్పినారు.

మరల హుజూర్ ఇలా తెల్పినారు: హజ్రత్ ఉమర్ వాగ్మూలం వ్రాయిస్తున్న సమయంలో హజ్రత్ తల్హా మదీనాలో లేరు. మరొక కథనము ప్రకారం బహుశా ఇదే సత్యమై ఉండవచ్చును. ప్రజలు హజ్రత్ ఉస్మాన్ గారి బైఅత్ చేసిన తరువాత మదీనాకు తిరిగి వచ్చారు.

హజ్రత్ ఉస్మాన్ అమరుడైనప్పుడు బదర్ అనుచరులు హజ్రత్ అలీ వద్దకు చేరుకోని ఖిలాఫత్‌కు మీకన్న ఎక్కువ అర్హత గలవారు మరొకరు ఉన్నారని మేము భావించడం లేదు. కావున మీరు మీ చేతిని ముందుకు చాపండి, మేము మీ బైఅత్ చేస్తామని విన్నవించుకున్నారు. అందరికన్న ముందుగా హజ్రత్ తల్హా మెంబర్ వద్దకు చేరుకొని బైఅత్ చేశారు.

హజ్రత్ తల్హా, హజ్రత్ జుబైర్, హజ్రత్ ఆయిషా వంటివారు హజ్రత్ అలీ బైఅత్ చేశారా? లేదా? అనే విషయాన్ని చర్చిస్తూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ ఇలా తెల్పినారు. వారు ఖిలాఫత్‌ను వ్యతిరేకించ లేదు. కేవలం వారికి హజ్రత్ ఉస్మాన్ గారి హంతకుల విషయంలోనే పట్టుదల ఉండేది. మరల నేను మీకు తెల్పుచున్నాను. వారు హజ్రత్ అలీ బైఅత్ చేయలేదని మీకు ఎవరైతే తెల్పినారో వారు అబద్దము తెల్పినారు. హజ్రత్ ఆయిషా తమ పొరపాటును స్వీకరిస్తూ మదీనాకు వెళ్ళిపోయిరి. తల్హా మరియు జుబైర్‌లు బైఅత్ చేయకుండా మృతి చెందలేదు.

తరువాత ప్రస్తావించు విషయమేమనగా,

హ॥జ్రత్ తల్హా మరియు జుబైర్‌లను గూర్చి ప్రస్తావించెదను. ఆం హ॥జ్రత్ సల్లలల్లాహు అలైహి వసల్లం స్వర్గపు శుభవార్తను ఇచ్చిన 10 మంది అనుచరులలో ఈ ఇద్దరు కూడ గలరు. కావున ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శుభవార్త నిశ్చయముగా పూర్తి చేయబడును. అంతేగాకా వారు యుద్ధములో పాల్గొన్నందుకు ప్రాయశ్చిత్తము కూడ చేసుకొనిరి.

హ॥జ్రత్ ఉస్మాన్ గారి అమరత్వం మరియు హ॥జ్రత్ అలీ బైఅత్, జమల్ యుద్ధమును గూర్చి వివరిస్తూ హ॥జ్రత్ ముస్లేహ్ మౌవూద్ ఇలా తెల్పినారు: మక్కాకు వెళ్ళిన ఒక బృందం హ॥జ్రత్ ఉస్మాన్‌ను హత్య చేసిన వారితో ప్రతీకారం తీర్చుకొనుటకు యుద్ధం ప్రకటించాలని హ॥జ్రత్ ఆయిషా గారిని సిద్ధం చేశారు. కావున వారు ఈ విషయంపై ప్రకటన చేశారు, పైగా అనుచరులను తమకు సహకరించగలరని పిలుపు నిచ్చారు. హ॥జ్రత్ ఉస్మాన్‌ను హత్య చేసిన వారితో త్వరగా ప్రతీకారం తీర్చుకోవాలనే నిబంధనతో హ॥జ్రత్ తల్హా మరియు హ॥జ్రత్ జుబైర్‌లు హ॥జ్రత్ అలీ బైఅత్ చేశారు. వారు త్వరగా అనగా వెంటనే అని భావించారు. కాని హ॥జ్రత్ అలీ మాత్రం వారి ఆలోచనలకు భిన్నముగా వ్యవహరించసాగిరి. అనగా ముందుగా రాష్ట్రలను ఏర్పాటు చేసి, వ్యవస్థను పటిష్టం చేయాలని. ఆ తరువాత హంతకులను శిక్షించాలని భావించారు. ఎందుకనగా ముందుగా ఇస్లాంను కాపాడుకోవాలని, తరువాతే హంతకులను శిక్షించడం ఉత్తమమని భావించారు. ఈ భేదాభిప్రాయాల వలన బహుశా హ॥జ్రత్ అలీ తమ వాగ్దానంను మర్చిపోయారని తల్హా మరియు జుబైర్‌లు భావించారు. ఎందుకనగా వారు ఒక నిబంధనపై బైఅత్ చేశారు. కాని వారి దృష్టిలో ఆ నిబంధన పూర్తి కావడం లేదు. అందుకోసమే వారు ధర్మ శాస్త్ర ప్రకారముగా తమను తాము బైఅత్ నుండి బయటికి వచ్చిన వారిగా భావించుకొనిరి. హ॥జ్రత్ ఆయిషా గారి ప్రకటన వారికి తెలియగానే వారు కూడ వెళ్ళి హ॥జ్రత్ ఆయిషా గారి వర్గములో కలసిపోయారు. అనగా వారందరు హ॥జ్రత్ ఆయిషా తో కలసి బస్రా వైపు బయలు దేరినారు. హ॥జ్రత్ అలీకి ఈ సైన్యంను గూర్చి సమాచారం అందగా, వారు కూడ ఒక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని బస్రా వైపు బయలు దేరారు. బస్రా చేరుకున్న తరువాత వారు ఒక వ్యక్తిని హ॥జ్రత్ ఆయిషా మరియు తల్హా, జుబైర్‌ల వద్దకు పంపారు. ఆ వ్యక్తి ముందుగా హ॥జ్రత్ ఆయిషా సన్నిధికి చేరుకొని మీ ఉద్దేశము ఏమిటి? అని అడిగి తెలుసుకొనెను. అందుకు వారు మేము కేవలం సంస్కరణనే కోరుకుంటున్నామని సమాధానము నిచ్చారు. ఆ తరువాత ఆ వ్యక్తి తల్హా మరియు జుబైర్‌లను పిలిపించి మీరు ఇందుకోసమే యుద్ధము చేయుటకు సిద్ధముగా ఉన్నారా? అని వారి ఉద్దేశములను కూడ అడిగి తెలుసుకొనెను. అందుకు వారు అవునని సమాధానమిచ్చారు. అప్పుడు ఆ వ్యక్తి ఒకవేళ మీరు సంస్కరణనే కోరుకున్నచో అందుకు మీరు ఎంచుకున్నటు వంటి ఈ విధానము సరైనది కాదు. ఈ విధానము వలన పెద్ద విపత్తు ఎదురు కావచ్చును. ప్రస్తుతం దేశ పరిస్థితులు సరిగా లేవు. ఒకవేళ మీరు ఒక వ్యక్తిని హతమార్చినచో అతని ప్రతీకారం తీర్చుకొనుటకు వేలాది మంది ముందుకు వచ్చెదరు. వారు ఎదురించుటకు ముందుకు వచ్చెదరు. ఈ క్రమంలో వారికి చాలా మంది సహకరించుటకు అవకాశం లభించును. కావున ముందుగా దేశ ప్రజలను ఐక్యత అనే త్రాడులో బంధించి, ఆ తరువాత దుష్టులను శిక్షించడం సంస్కరణ అనబడుతుంది. అలా కాకుండా ఆశాంతియుత వాతవరణంలో కొందరిని శిక్షించడం అనేది దేశంలోనే అల్లరులకు మూలకారణమగును వారికి నచ్చజెప్పారు. ఈ విషయాలను శ్రద్ధతో విన్న తరువాత తల్హా మరియు జుబైర్‌లు ఒకవేళ హ॥జ్రత్ అలీ ఉద్దేశము ఇలాగే ఉన్నచో వారిని ఆహ్వానించండి మేము వారితో కలసిపోతామని సమాధానము ఇచ్చారు. అందుకు ఆ వ్యక్తి హ॥జ్రత్ అలీకి సమాచారంను అందించెను. ఇరుపక్షాల ప్రతినిధులు ఒకరినొకరు కలుసుకున్నారు. ఆపై యుద్ధం చేయడం సమంజసం కాదని, కేవలం సంస్కరణ చర్యలే చేపట్టవలెనని తీర్మాణించుకున్నారు. ఈ వార్త సబాయీలకు అనగా అబ్దుల్లాహ్ బిన్ సబా మరియు హ॥జ్రత్ ఉస్మాన్ హంతకులకు తెలియగానే వారిలో ఆందోళన కలుగ సాగింది. వారు సమావేశమయ్యాక ముసల్మానులు పరస్పరం ఒప్పందం చేసుకున్నచో అది తమకు చాలా పెద్ద నష్టమును కల్గించునని భావించారు. అందుకే ఎట్టి

పరిస్థితులలో సంధి కుదరకుండా చూడాలని తీర్మాణించుకున్నారు.

హజ్రత్ అలీ కూడ బస్రా చేరుకున్న రెండవ రోజు వారు జుబైర్‌తో భేటి అయ్యారు. భేటి సమయంలో హజ్రత్ అలీ వారిని "మీరు నాతో పోరాడుటకు ఒక సైన్యాన్ని సిద్ధము చేసుకున్నారు కాని, అల్లాహ్ తాలాకు సమాధానము నిచ్చుటకు ఏదైన కారణమును కూడ ఆలోచించి పెట్టుకున్నారా?, ఎందుకు మీరు మీ చేతులారా ఇస్లాంను నాశనం చేయాలని చూస్తున్నారు?. దీనిని ప్రాణాలను అర్పించి కాపాడుకోవడం జరిగింది. నేను మీ సోదరుడి లాంటి వాడిని కాదా?, గతంలో ఒకరి రక్తం మరొకరిపై హరామ్‌గా భావించేవారు. మరి ఇప్పుడు ఏ కారణం చేత దీనిని హలాల్‌గా భావిస్తున్నారు?. ఒకవేళ ఏదైన నూతన ఆదేశం అవతరించినచో ఒప్పుకునే వారము. కాని ఎలాంటి నూతన ఆదేశాలు అవతరించనప్పుడు మరి ఈ పోరాటాలు ఎందుకు? అని ప్రశ్నించెను. అప్పుడు హజ్రత్ తల్హా, ఆ సమయంలో వారు కూడ హజ్రత్ జుబైర్‌తోనే ఉన్నారు. హజ్రత్ జుబైర్‌తో ఉన్నటువంటి హజ్రత్ తల్హా రజియల్లాహు అన్‌హు "మీరు హజ్రత్ ఉస్మాన్ హంతకులపై ప్రజలను రెచ్చగొట్టారు" అని సమాధానమిచ్చెను. అందుకు హజ్రత్ అలీ హజ్రత్ ఉస్మాన్ హత్యలో పాల్గొన్న వారిని నేను శపిస్తున్నాను అని పలికిరి. ఆ తరువాత మరల హజ్రత్ అలీ హజ్రత్ జుబైర్‌ను " దేవుని ప్రమాణం! నీవు అలీతో యుద్ధం చేయుదువు, నీవు దౌర్జన్యుడిగా మారుదువు అని రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిన విషయం నీకు గుర్తుకు లేదా? అని ప్రశ్నించెను. ఇది విని హజ్రత్ జుబైర్ తన సైన్యం వైపు తిరిగి వెళ్ళిపోయెను. ఆపై హజ్రత్ అలీతో ఎన్నడు యుద్ధం చేయనని ఒట్టు వేసుకున్నారు. పైగా తాను పొరపాటు పడ్డానని అంగీకరించారు. ఈ విషయం సైన్యంలో వ్యాపించగా ఇక యుద్ధము జరుగదని, సంధి కుదురుతుందని అందరు ఊపిరి పీల్చుకున్నారు. కాని దుష్టులు చాలా భయపడిపోయారు. వారు ఆ సంధిని అడ్డుకోవడం కోసం ఆ రోజు రాత్రి ఒక ఉపాయాన్ని రచించారు. హజ్రత్ అలీ సైన్యంలో ఉన్న దుష్టులు హజ్రత్ ఆయిషా మరియు హజ్రత్ తల్హా, జుబైర్‌లు ఉన్నటువంటి సైన్యంపై రాత్రి వేళ దాడిచేసి ముసల్మానులను హతమార్చారు. వారి సైన్యంలో ఉన్న దుష్టులు హజ్రత్ అలీ సైన్యంపై దాడి చేసి ముసల్మానులను హతమార్చారు. ఫలితముగా అల్లరులు పుట్టాయి. ప్రతి వర్గము వారు రెండవ వర్గము వారిని మోసం చేశారని భావించారు. వాస్తవానికి ఇది కేవలం సబాయీల పన్నాగం మాత్రమే. యుద్ధం ప్రారంభము కాగానే బహుశా హజ్రత్ ఆయిషా ద్వారా ఈ అల్లర్లను అల్లాహ్ తాలా దూరం చేయవచ్చునని భావించి హజ్రత్ అలీ ఎవరైన వెళ్ళి హజ్రత్ ఆయిషా గారికి సమాచారంను అందించమని గట్టిగా అరిచారు. ఫలితముగా హజ్రత్ ఆయిషా ఒంటెను సైన్యము ముందుకు తీసుకరాగా, పరిస్థితులు ఇంకా భయంకరముగా మారిపోయాయి. ఇలా జరిగినచో తమ ప్రయత్నాలన్ని వృధా అవుతాయని భావించిన దుష్టులు హజ్రత్ ఆయిషా గారి ఒంటేపై బాణాలను విసరడం ప్రారంభించారు. అందుకు హజ్రత్ ఆయిషా ఓ ప్రజలారా యుద్ధాన్ని వదిలివేయుము!. దేవునికి, ప్రళయ దినమున ఇవ్వవలసిన లెక్కలకు భయపడుము అని గట్టి గట్టిగా పిలుపునిచ్చారు. అయినా కూడ దుష్టులు తమ దుశ్చర్యలను ఆపలేదు. నిర్విర్యామముగా వారి ఒంటెపై బాణాలు విసురుతూనే ఉన్నారు. బస్రా వాసులు హజ్రత్ ఆయిషా గారి సైన్యంలో ఉన్నందున వారు వెంటనే హజ్రత్ ఆయిషా గారి చుట్టు ప్రక్కల ఏకమయ్యారు. ఉమ్ముల్ మోమినీన్ పిలుపును పట్టించుకోక పోవడం వలన వారు చాలా కోపోద్రికులై తమ ఖడ్గాలను చేత పట్టుకొని ఎదురుగా ఉన్నటు వంటి సైన్యంపై దాడి చేశారు. ఇప్పుడు యుద్ధమంతయు హజ్రత్ ఆయిషా గారి ఒంటేను కేంద్రముగా చేసుకొని సాగుచున్నది. అనుచరులు గొప్పగొప్ప వీరులందరు ఆ ఒంటె చుట్టు ఏకమయ్యారు. ఒకరి తరువాత ఒకరు వీరమరణం పోందుతూనే పోయారు కాని ఆ ఒంటెను కాపాడుటలో ఎవరు కూడ వెనుకడుగు వేయలేదు. హజ్రత్ జుబైర్ యుద్ధంలోనే పాల్గొనలేదు. వారు వేరొక చోటుకు వెళ్ళిపోయారు. కాని ఒక దౌర్భాగ్యుడు వారిని వెంబడించి వారు నమాజ్ సల్పుచుండగా వారిని హతమార్చెను. హజ్రత్ తల్హా యుద్ధ మైదానంలో దుష్టుల చేతిలో వీరమరణం పోందినారు. మరోవైపు యుద్ధం తీవ్రరూపమును దాల్చుతుండగా కొందరు

హ|జత్ ఆయిషాను యుద్ధ మైదానం నుండి ప్రక్కకు తీసుకవెళ్ళనంత వరకు ఈ యుద్ధం ఆగదని భావించి వారి ఒంటె కాళ్ళను నరికి వేశారు. పల్లకిని నేలపై దించారు. అప్పుడు యుద్ధం ఆగిపోయింది. ఈ దృశ్యాన్ని చూసి హ|జత్ అలీ ముఖము ఆవేదనతో చాలా కోపగ్రస్తులయ్యారు. కాని జరిగిన దానికి ఎవరు ఏమి చేయలేని స్థితిలో ఉన్నారు. యుద్ధం ముగిసిన తరువాత మృతి చెందిన వారిలో హ|జత్ తల్హా మృతదేహంను చూసి హ|జత్ అలీ చాలా బాధపడ్డారు. ఈ ఘటనలన్నింటని పరిశీలించినచో ఇందులో అనుచరుల తప్పిదమేమి లేదని, ఇదంతయు ఉస్మాన్‌ను హత్యచేసిన దుర్మార్గుల పనేనని తెలిపోయింది. పైగా హ|జత్ తల్హా మరియు హ|జత్ జుబైర్‌లు హ|జత్ అలీ బైఅత్‌లోనే మృతి చెందారని కూడ అర్థమవుతుంది. ఎందుకనగా, వారు తమ ఆలోచనలను వీడినారు. పైగా హ|జత్ అలీకి సహకరించుటకు ముందుకు వచ్చారు. కాని కొంత మంది దుష్టుల చేతిలో మరణించారు. అందుకని హ|జత్ అలీ వారిని హతమార్చిన వారిని శపించెను.

ఆ యుద్ధంలో ఒక అనుచరుడు హ|జత్ తల్హా వద్దకు వచ్చి "ఫలాన సమయంలో నేను నివ్వు ఇద్దరం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమావేశంలో కూర్చొని ఉన్నాము. అప్పుడు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం నీతో తల్హా ఒక సమయంలో నీవు ఒక సైన్యంలో మరియు అలీ మరొక సైన్యంలో ఉందురు, అలీ న్యాయముపై ఉండును. కాని నీవు పోరబడుతావు" అని తెల్పిన విషయంను గుర్తు చేసెను. ఈ విషయం వినగానే హ|జత్ తల్హాకు జ్ఞానోదయం కల్గింది. అందుకు వారు " నిజమే, నాకు ఆ విషయం గుర్తుకు వచ్చింది" అని తెలిపి ఆ సమయంలోనే సైన్యం నుండి విడిపోయారు. వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వాక్కును పూర్తి చేయడం కోసం యుద్ధంను విడిచిపెట్టి వెళ్ళుచుండగా, హ|జత్ అలీ సైన్యంలో ఉన్నటువంటి ఒక దౌర్భాగ్యుడు వారిని వెంబడించి చురకత్తితో హతమార్చెను.

ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్టా హ|జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక ఉపదేశాన్ని మీకు చదువి వినిపించెదను.

గృహాలను కాంతివంతముగా అలంకరించు కొనుము. ప్లేగ్ వ్యాధి వ్యాపిస్తున్న సమయంలో తెల్పిన విషయమిది. గృహాలను శుభ్రముగా ఉంచుకోగలరు, దుస్తువులను కూడ శుభ్రముగా ఉంచు కోగలరు. మరల హ|జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి. నేటి రోజులు చాలా భయంకరముగా ఉన్నవి. గాలి కూడ విషపూరితముగా మారింది. కావున శుభ్రతను పాటించుట కూడ సున్నత్ అనబడుతుంది. పవిత్ర ఖుర్ఆన్‌లో వ సియాబక ఫతహిర్ వ ర్రుజ్‌జ ఫఅజుర్ అని పేర్కొనడం జరిగింది.

మరల వారిట్లనిరి. మీరు స్వఛ్చమైన మార్పును అలవర్చుకున్నప్పుడే అది మిమ్ములను దేవుని శిక్ష నుండి కాపాడుతుంది.

అల్లాహ్ తాలా అహ్మదీయులందరికి ఈ రోజులలో అధికముగా దుఆలు చేయు భాగ్యమును కల్పించుగాకా!

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| ................................................ | ................................................ |
| ................................................ | ................................................ |
| ................................................ | ................................................ |
| ................................................ | ................................................ |